## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.16.07-2018.**

**హత్యా యత్నం కేసులో నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమాన**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.220/2014 సెక్షన్ 341, 307, 109, 147, 144, 148 రెడ్ విత్ 149 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన కంకిపాడు, హరిజన వాడకు చెందిన తట్రమూడి వినయ్ కుమార్(23)కు ది.16.07.2018న 8వ అడిషినల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు రూ.10,000 జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కంకిపాడు, హరిజనవాడకు చెందిన దేవరపల్లి చంటి తన భార్య అయిన రాణి కంకిపాడు 5వ వార్డు మెంబర్‌గా వైసిపి తరుపున గెలిచి ఉండగా టి.డి.పి పార్టీ ఉప సర్పంచ్ పులి కామేశ్వర రావుకు సపోర్టుగా ఉంటుండగా ది.25.06.2014వ తేది మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో పులి కామేవ్వర రావు, దేవరపల్లి చంటి ఇద్దరు కంకిపాడు పంచాయితీ ఆఫీస్‌లో గల ఇ.ఓ గారి రూములో కుర్చుని ఉండగా, ఆదే సమయంలో పంచాయిత్ ఆఫీసులోనికి కంకిపాడు సర్పంచ్ అయిన తట్రమూడి వజ్రకుమారి వచ్చి ఇ.ఓ గారి రూమురో కుర్చున్న పై ఇద్దరిని చూచి పంచాయితీ ఉద్యోగిని పిలిచి ఇ.ఓ గారు లేని సమయంలో ఆరూములో వారికి పనేంటి బయటకు వెళ్ళి పోమ్మని పంచాయితీ ఉద్యోగి చేత చెప్పించడం జరిగింది. అంతట వారిద్దరు పంచాయితీ ఆఫీసులో మాకుకూడా హక్కు ఉన్నది అని వజ్రకుమారి గారికి చెప్పమని చెప్పడం జరిగింది. ఆ మాటలు విన్న ప్రెసిడెంట్ వజ్రకుమారి మరియు తన అన్నయ్య శివయ్య వారి వద్దకు వచ్చి వారితో గొడవ పడి మీకు హక్కు లేదు మీరు బయటకు వెళ్ళిపోమ్మనడం జరిగింది. అంతట ఇరువురు కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోవడం జరిగింది. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు ఎస్.ఐ గారు ఇరు వార్గాల వారిని పిలిపించి విచారించి పంపడం జరిగింది. అదే రోజు రాత్రి సుమారు 8 గంటల సమయంలో దేవరపల్లి చంటి కంకిపాడు మార్కెట్‌కు పనిమీద వెళ్ళి తిరిగి తన ఇంటికి వెళ్ళుతుండగా కంకిపాడు లాకుల వద్దగల అప్పర్‌ప్రైమరీ స్కూలు వద్దకు వచ్చు సరికి అక్కడ కాపు కాసి ఉన్న ప్రెసిడెంట్ వజ్రకుమారి, అమె అన్నయ్య కాసిపోగు శివయ్య, అమె కొడుకు తట్రమూడి వినయ్ కుమార్, కాసిపోగు కృష్ణ, మందా నాని, కొల్లి శ్రీకాంత్ అలియాస్ రాజేష్‌లు చంటిని అపి, ప్రెసిడెంట్ వజ్రకుమారి ఉదయం పంచాయిత్ ఆఫీసులో నన్ను తిట్టావు అని అడుగుతుండగా ప్రెసిడెంట్ వజ్రకమారి కుమారుదు అయిన వినయ్‌కుమార్ అకస్మాత్తుగా దేవరపల్లి చంటిపై కత్తితో దాడిచేసి ఎడమ డోక్కనందు, తలపైన, కుడి బుగ్గపైన, ఎడమ చేతిపైన మరియు బోడ్డుపైన పొడవగా రక్తపు గాయములు అయినాయి. వినయ్ కుమార్ చంటిని పొడుస్తుండగా మిగిలిన ఐదుగురు కొట్టు నాకొడుకుని అని సపోర్టు చేయడం జరిగింది. చుట్టుప్రక్కల వారు వచ్చు సరికి వారందరూ పారిపోవడం జరిగింది. అంతట చంటిని తన భార్య మరియు తన భందువు అయిన నానిలు 108లో విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళడం జరిగింది. అక్కడ చంటి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.గుణరామ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా మూడవ నిందితుడైన తట్రమూడి వినయ్‌కుమార్(23)పై కేసు నిరూపించ బడటంతో, 8వ అడిషినల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు జడ్జి శ్రీ యన్.రమేష్ బాబు గారు, ఈ రోజు అనగా ది.16.07.2018న నిందితునకు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.10,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి అచ్చమ్మగారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 21 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---